# కలగా జరిగిన గాథ

అంత్యశ్రీకి ఆ చప్పుడు ఆశ్చర్యాన్ని కలిగించింది. తలుపు తెరిచుకుంది. రివ్వున చల్లనిగాలి వీచింది. సువాసనావాసితంగా మందంగా వుంది. మనిషి తెరిచినట్టే తెరుచుకున్న ఆ తలుపు మళ్ళా మెల్లగా మూసుకుంది. ఈసారి అంత్యశ్రీకి మరీ ఆతృత, బితుకూ కలిగాయి. ఏదో గాలితాకిడికి అలాగయిందని మనస్సు ధైర్యం చేసుకొంటున్నాడు. హఠాత్తుగా గది తలుపు తను లోపలుండగానే తనే వేసుకున్నట్టు ఇనుపగడియపడింది. అంత్యశ్రీకి కాళ్లు గజగజ వణికాయి. రెండువేళ్ళ మధ్య బందీకృతమైన సిగరెట్ తఫీమని స్వేచ్ఛ పొందింది. ఇందాకటి చల్లనిగాలికి ఎగిరిన కాగితాలు కదిగారు తమను సర్దుకోలేదేమా అని ఎదురుచూస్తున్నాయి. అంత్యశ్రీకి తను కెవ్వున కేకవేసి పడతాడేమో నని పించింది. కాని అలా జరుగలేగు. గొంతులోంచి బయటపడదామని ప్రయత్నిస్తున్నాయి మాటలు. ఎవరో నోటిమీద చెయ్యివేసి నొక్కేసినఅనుభూతి చెందాడు. భార్యని పిలుద్దామనుకున్నాడు. "లక్ష్మీ" నోరుతెరిచేవున్నదే! కాని ఆశక భయం చేతో ఏమో ఆగది దాటి వెళ్లలేదు. పిలుపుకిమాత్రం సమాధానం వచ్చింది. "ఏం నాయనా" అని.

ఎంత చల్లనిజవాబు. కాని తనని నాయనా అనేవాళ్లు ఈలోకంలోనే లేరే! ఉన్నా లక్ష్మిని పిలిస్తే వీళ్లు పలకడమేమిటి? దగ్గర కొచ్చి ఆమాటలు తనచెవిలో మాట్లాడినట్లున్నాయి. మళ్ళీ భయపడ్డాడు. తను పిలుపు గట్టిగా పిలవలేదు. పొరపాటున లక్ష్మి పలికిందనుకున్నాడు కాని! "లక్ష్మీ" ఈసారి గట్టిగా పిలిచాడు.

"ఆఁ వచ్చాను. నీకోసమే వచ్చాను. ఎందుకంతగోల చేస్తావు. నీతో మాట్లాడాలి" అన్నదా అదృశ్యవాక్కు.

ఈసారి అంత్యశ్రీ నిజంగా త్రుళ్ళిపడ్డాడు. ఆ మాట లెక్కడనుంచి వస్తున్నాయో, ఎవళ్ళాడుతున్నారో ఏమీ తెలియలేదు. కాళ్లు గజగజలాడాయి. కళ్లు బైర్లు కమ్మేయి. బుఱ్ఱ తిరిగిపోయింది. నిల

ద్రొక్కుకుంటూ "ఎవరదీ" అని అనగలిగినందుకు తనని తా నభినందించుకున్నాడు.

"నేను లక్ష్మిని. ప్రపంచగమనాన్ని శాసించే డబ్బు - సంపదకు అధిదేవతని" అంత్యశ్రీకి భయం పోయింది. తత్ స్థానే సంభ్రమం - ఆశ్చర్యం - కింకర్తవ్యతా మూఢత్వం, ఆవరించాయి. ఇది నిజం అవునా కాదా? దేవి తనని వరాలు కోరు కొమ్మనడానికి వచ్చిందా? ఒక్క వరంలోనే ఐహికాముష్మిక సుఖాలన్నీ కోరుకున్న శెట్టిగారైనా ప్రక్కనులేరే!

లక్ష్మీమాత అన్నది "ఒరేయ్! నువ్వు లేనిపోని వేషాలువేసి కవిత్వం చెప్పావని తెలిసిందంటే నీ యింటివైపైనా చూడను. వాళ్లిద్దరే నీకు శరణ్యం" లాలనగా ముద్దు కొడుకుతో అన్నట్టు. అంత్యశ్రీ భయపడుతూ "క్షమించు తల్లీ! నే నే మపచారం చేశాను తల్లీ."

"లక్ష్మి కటువుగా అన్నది "శత్రువుల నాదరిస్తే మిత్రులకు ద్రోహంకాదూ? అల్లాగే". అంత్యశ్రీకి ఆప్రశ్న అర్థంకాలేదు. "నాకు అర్థం కాలేదు తల్లీ" అన్నాడు. లక్ష్మీదేవి "మంచికోసం చెప్పేనని రుచించవు. నీ హితమే కోరుతున్నాను. నాకూ దానికీ పడదని నీకు తెలుసుగదా! దాన్ని ఎందుకు ఆరాధిస్తావు? అన్నం కూడిస్తుందా గుడ్డ ఇస్తుందా? మా దేవతాకోటిలో ఇంత అప్రయోజకశిఖామణి మరొకతె లేదు. దాన్ని నమ్ముకున్నవాళ్ళందరూ చెడ్డారు. దానికి బాగా పదిరించిలేస్నేహం! నాతో పడనివాళ్ళని తనకు సహచారిణులుగా చేసుకుంటుంది. నాకూ మా అక్కకీ విరోధం అని తను ఎక్కడుంటే మా అక్కనికూడా అక్కడికే తీసికెళ్తుంది నామీద పగ సాధించడానికి. ఎన్ని యుగాలకైనా నన్ను వాళ్ళు జయించలేరు. ఎప్పుడూ నాదే పైచేయి. ఆ కృష్ణరాయల కాలంలోనూ వీళ్లెంత మిడిసిపడేవాళ్ళు. నా కోడలున్నచోటనే రాయలు వారు

నన్ను కట్ట పడేశారట. అంతేకాని నేను రాయలులోఉన్న నా భర్త అంశాన్ని గౌరవించడానికి అలాగ ఉన్నానని ఈమట్టిబుఱ్ఱలకు తట్టి వుండా? అవన్నీ పాత విషయాలు కాని ఇప్పటికైనా నా ఆజ్ఞను అర్థం చేసుకున్నావా వెంటనే ఆ కవిలకట్ట తగలబెట్టు."

అంత్యశ్రీ బ్రహ్మాండమైన ఊచ్చుల్లో పడ్డాడు. ఆ శారదను రోజూ ఆరాధిస్తూ ఊరుకోక ఉదయమే లక్ష్మీస్తోత్రపారాయణం ఎందుకు చేస్తున్నానురా బాబూ! అని చింతిల్లాడోసారి. బాగుంది! ఈ దేవతా యుద్ధంలో మధ్య తాను నలిగిపోవాలాయేఁవిటి? అయినా ఎంత దేవతలైనా భయపడ్డకొద్దీ మరీ అల్లరి పెడతాగు. ధైర్యంగా అడిగి తేల్చుకోవాలి ఈ విషయ్ం


## బహుమతి రు. 500

(గవర్న మెంటు రిజిస్టర్డు)

తెల్ల వెండ్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మాసువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెండ్రుక లను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చలవనిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0. 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/-లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H. O) P O Rajdhanwar, (H. Bagh).

సమస్త చర్మవ్యాధులకు నిపుణ చికిత్స! క్యాటలాగు ఉచితం.

## జి. వి. రెడ్డి & కో., (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమం"

గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.

# ★ కలగా జరిగిన గాథ ★

"ఏంటి టాలోచన వేగిరం జవాబియ్యి" తొందర పెడ్తోంది క్షీరసాగర తనయ.

"ఆలోచన కాదు తల్లీ నా బాధ నువ్వు గ్రహించే ఉంటావు. ప్రతిష్ఠకోసం ప్రాకులాడే నాలాంటి అభాగ్యజీవులమీద కొస్త కారుణ్యం కనబర్చు తల్లీ" అన్నాడు అంత్యశ్రీ.

"ఏంవిట్రా పతిష్ఠ అంటే ఎందులో ఉన్నదో తెలియక మాట్లాడుతున్నావు. నువ్వు దాని కొలువు మానేసిన క్షణంనుంచి నా కృపావీక్షణాలవల్ల పేరుప్రతిష్ఠలు, డబ్బు మూలినంత సంపాదించగలవు" అన్నది లక్ష్మీదేవి.

'ఎన్ని క్షణాలు నీ వీక్షణాలుంటాయో' అనుకున్నాడు అంత్యశ్రీ లోలోపల. బుఱ్ఱ ఝూడించి యోచించి చూశాడు. తాను ఈ రచనలతో యుద్ధం మానివేసి కాలుమీద కాలేసుకుని చిన్న కార్లలోనూ సిమెంటు భవనాల్లోనూ విలాసం చిత్తగిస్తూ డబ్బు కాల్చేస్తూ ఉంటాడా? అవ్వే అవన్నీ క్షణభంగురమైన సుఖాలు. శాశ్వతంగా ఆచంద్రార్కం పేరు నిలబెట్టే కావ్యస్రష్టపదవి కోసం అంకితమయ్యేదా? కాని ఎవరు విన్నా నవ్విపోతారే! ఎదురుపడ్డ సంపదని ఎదిరించి ఐహిక సుఖాలకు దూరమయ్యావురా అని దుయ్యబడతారే. ఒకవేళ నా హృదయానికి జవాబు చెప్పుకుందామనుకున్నా, ఈవిడ కోపగించి నాలుగురోజులు ఈవైపు చూడకపోతే నా కావ్యకృషి అంతా బుగ్గిపాలేగదా! ఈమెతో విరోధం తెచ్చుకో కూడదు. మరిద్దరినీ వశం చేసుకోగలమా! అమ్మో అది అసంభవం. అలా చేసుకున్నవాళ్లున్నారా? లేకేం సినిమాల్లో చేరిన కవులు. బలే మంచి ఆలోచనే! ఈవిడ ముందు ఈ ప్రశ్న పడేస్తే జవాబు చెప్పలేక విలవిలలాడుతుంది.

"ఏంరా! నా మాటకు సమాధానం చెప్పవేం?" లక్ష్మీదేవి చాల చిరాకుపడ్డది.

"క్షమించు తల్లీ! చిన్న సందేహం బాధిస్తూంది" ధైర్యంచేసి అంత్యశ్రీ అన్నాడు.

"ఏమిటది" లక్ష్మీమాత అన్నది. "నన్ను మా కోడల్ని కలవవద్దని చెప్పేవు. అంటే నీ కోడలున్నచోట నీ చూపైనా పడదని కదూ! మరి అలాగ మీ యిద్దరి కటాక్షం పొందినవాళ్లగురించి" అనుకున్న మాట లప్పగించేశాడు అంత్యశ్రీ.

"చెప్పు. ఎవరలా నన్ను ద్రోహంచేసేవారున్నారో చెప్పు. వాళ్ళని వెంటనే ఒదులుకుంటాను" ఆత్రుతగా అడిగింది శ్రీదేవి.

"సినీమాల్లో కవులు" చెప్పాడు అంత్యశ్రీ.

శ్రీదేవి స్మితపడింది "ఓస్! వాళ్లు నాకు ప్రియపుత్రులు" అన్నది.


"అక్కే ఏమిటా పక్షపాతమని అడుగుతున్నాను" అంత్యశ్రీ ధైర్యంగా ప్రశ్నించేడు.

"వాళ్లు నాకు సంతోషాన్నిస్తున్నారు. నన్నారాధిస్తున్నారు. వాళ్ళ కావ్యాలు కవిత్వాలూ అన్నీ నాకోసమే. వాళ్లేది చేసినా నాకోసమే. వాళ్ళచేతుల్లోపడి అం ఎంత హింసపడుతోందో చూసి ఆనందిస్తున్నాను. ఆమె వాక్స్వరూపిణి అట. ఆమె శరీరం అంతా బాధపెడుతూనే వున్నారు. మాటలను సాగదీస్తున్నారు. కుంగిస్తున్నారు. ఒత్తులు లేనిచోట్ల దిగ్గొడుతున్నారు. శరీరాన్ని వారిష్టం వచ్చినట్లూ వంచి బాధించుతున్నారు. నాకు చాలా ఆనందం. ఆమెను బాధించడం, నన్నారాధించడం చాలదూ" లక్ష్మీదేవి ఉద్రేకంగా చెప్పి ఉపశమించింది.

"అవునుతల్లీ! నువ్వన్నదీ నిజమే" అని ఒప్పుకున్నాడు అంత్యశ్రీ. "అవునుకద! ఇప్పుడైనా నేను మోసపోలేదని గ్రహించేవా! ఆలోచించుకో! ఏనాడు కావ్యాల గొడవ వదిలేస్తావో ఆనాడే తిరిగి నా రాక" లక్ష్మీదేవి ముగించింది.

గమ్మని వాసన విసరిన గాలితో గడియ ఊడి తలుపు తెఱచుకోవడం జరిగింది. అంత్యశ్రీకి ఒళ్ళంతా జ్వరం జారినట్లు చిఱుచెమట పట్టింది. తనేం మాట్లాడాడో — ఎవరితోనో — అది కలో — నిజమో తెలిసికోలేక బాధపడుతున్నాడు. అంత్యశ్రీ గృహలక్ష్మి తలుపు తోసుకుని వచ్చింది. "ఏమండీ! నేను వచ్చేముందు గది తలుపు తెఱచుకుని ఎవరండీ వెళ్తున్నారు. అబ్బ! వాసన గుప్పెసింది. నేను విన్నానులెండి. ఎవరో ఆడాళ్లు మాటలాడుతున్నారు. పోనీండి నాతో చెప్తారా యేమిటి" ఒక్కసారి గాభరాగా అనేసింది. అంత్యశ్రీ "మంచినీళ్లు" అనిమాత్రం నోటితోనూ చేత్తోనూ చెప్పాడు. లక్ష్మి పట్టుకువచ్చి అందించింది. తాపీగా తాగని జరిగినదంతా పూస గ్రుచ్చాడు. లక్ష్మి నమ్మింది. గజగజలాడింది భయంతో. కిలకిలలాడింది ఆనందంతో. అంత్యశ్రీ విశ్రమించాడు.

మరునాడుఉదయం లక్ష్మి అమృతహస్తంతో కమ్మని కాఫీ అందుకుని, సేవించి, గదిలో కూర్చొని నిన్న ఆపిన గేయనాటిక పూర్తిచేస్తున్నాడు. గది తలుపులు రెండూ తెఱచుకునే ఉన్నాయి. తెల్లగా సున్నం వేయబడ్డ గోడలు కొంచెం ప్రకాశమానంగా ఉన్నాయి. అంత్యశ్రీ 'వెల్లవేయించడంచేత' అనుకున్నాడు. క్రమేణా ట్యూబ్ లైటు వెలిగించినట్లు చల్లని వెలుగు గదంతా నింపుకుంది నవ్వులలా. అంత్యశ్రీకి

ఎందుకో భయంవేసింది. ఐనా నిన్నటి సంఘటన మళ్ళీ పూర్తి ధైర్యాన్ని ఇచ్చింది. కొంచెం చిరాకు కూడా వేసిం దతనికి, 'ఎంత తను దేవత అయితే మాత్రం మానవులను పీడించడమేనా ఏఁవిటి ఈవిడ పని. తనెవళ్లను కొలిస్తే ఆవిడ కెందుకో! మరి ఛాందసం మనిషిలాగుంది' అని మనసులో అనుకున్నాడు.

"అవును నాయనా! నువ్వనుకున్నది నిజం. నేను వాగ్దేవిని. నీ మాటలు నాకు బోధపడ్డాయి. ఆవిడ ముసలిదౌతున్న కొలదీ నువ్వన్నట్టు ఛాందసం హెచ్చవుతూంది"

అంత్యశ్రీకి వాగ్దేవిమాటలు అమృత వర్షంలా ఉన్నాయి. తను ధన్యుడినయినా నని భావించాడు. శారద మళ్ళీ అన్నది "ఏం నాయనా! నిన్న ఆవిడ వచ్చి ఏమేఁవిటో బెదిరించిందికదూ! నీ కెందుకూ భయం. నీకు శాశ్వత కీర్తి సంపాదించి యివ్వడానికి నేను పూనుకున్నాను. నీ ప్రాణం బ్రతకలేకపోదు. అన్నం పర బ్రహ్మస్వరూపం. నేను పూచీ పడుతున్నాను. ఆ కీర్తే నీకు ఐహిక సౌఖ్యాలన్నీ సమకూర్చవచ్చు."

అంత్యశ్రీ "అలాగే తల్లీ" అన్నాడు.

"నిన్న నేదో చాల నిందించిందే నన్ను గురించి. గురివెంద తన వీపుమీద నలుపు తా నెరుగదుట. అల్లాగే వుంది విడ సంగతి" సరస్వతి మందహాసంతో అన్నది.

అంత్యశ్రీ "నిన్న నేనామెను 'సినీమా కవులవద్ద నీ కోడలున్నదికదా! నువ్వుకూడా ఎలా వరించేవు' అని అడిగేను తల్లీ! దానికి అన్నదికదా! 'వాళ్లు నాకు చాలసంతోషం కలిగిస్తున్నారు. నా కోడల్ని నానా యాతనలు పెట్టి శరీరాన్ని బాధపెడ్తున్నారు' అని సంబరపడుతూఅన్నది. 'ఇప్పుడైనా నేనెవరిచేతా మోసపోలేదని గ్రహించావా' అని చెప్పి వెళ్ళింది తల్లీ" అని పూర్తిచేశాడు.

"ఆవిడ మోసపోలేదూ! చిత్తుగా కురిడీ అన్నదావిడ. బాగా మోసపోయింది. అయినా కబుర్లు చెబుతుంది. అందుకే నా కళ్లు మండుతుంది. ఈవిణ్ని బాగా మోసం చేయగలవాళ్ళు సినీమా కవులు కనుకనే వాళ్ల అండనున్నాను. వాళ్ళు చేసే సేవ అంతా నాకే. రచయితలుగా నే పేరు సంపాదిస్తున్నారు. సేవాధర్మంలో ఏవైనా పొరబాట్లు జరగవచ్చు. అవి నేను సర్దుకుంటాను. ఈవిడమాత్రం కాకినాడ కాజా కొట్టేసింది. తనకోసం నన్నుపయోగించు కుంటున్నారని ఆమె అభిప్రాయం. నా కోసం ఆవిడ ఉపయోగపడుతూందని తెలియదు - నా ప్రియపుత్రుల కవిత్వంలో కవితావస్తువేది? డబ్బు! డబ్బు! కూడబెట్టిన కుబేరులు! ధనికులు! వాళ్లని నిందించి దుయ్యబడుతున్నారు నా వాళ్లు. లక్ష్మీపుత్రులు నాశనమవాలన్నారు. ధనికులు, బీదలు ఉన్న దేశానికి 'అభ్యుదయం' లేదన్నారు. నా ప్రియస్నేహితురాలు, సహచారిణి - పెద్దమ్మ ప్రియపుత్రులు, రైతులను, కార్మికులను, బీదలను, బిచ్చగాళ్లను వారి కవితావస్తువులను చేసుకొని తెగ పొగడుతున్నారు. ఇదంతా తనమీద ప్రేమా భక్తీ అనే అనుకుంటోందా? ఇప్పుడు తెలిసిందా నాయనా! పూర్తిగా ఎవరు మోసపోయిందిని" అన్నది శారద.

అంత్యశ్రీ "నిజమేనమ్మా" అన్నాడు.

వాగ్దేవి "నీ రచన సాగనీ నాయనా! ఇవి ఆచంద్రార్కం మాకు తెగని తగువులు. నువ్వు వినలేవు. విన్నా తీర్చలేవు" అన్నది.

అంతే. ధ్వనిలేదు. కాంతి మెల్లగా తగ్గిపోయింది. గది నిస్తేజంగా ఉన్నది. అంత్యశ్రీ విసనకఱ్ఱకోసం చూశాడు. "లక్ష్మీ" అన్నాడు. "ఆఁ వస్తున్నానండీ" అంటూ చేతులు తుడుచుకుంటూ వచ్చింది గృహలక్ష్మి. "ఇప్పుడేం మాటలు వినపడలేదూ" అన్నాడు. "అబ్బే" అంది గృహలక్ష్మి. "కోడల్ని పంపిందావిడ" అన్నాడంత్యశ్రీ. "ఏమిటో పూర్తిగా చెబుదురూ" అంది లక్ష్మి.

అంతా విన్నవించాడు అంత్యశ్రీ. లక్ష్మి "ఏమిటండోయ్ ఈ గొడవలు! ఆవిడే మోసపోయిందంటే ఆవిడే మోసపోయిందని చెప్పుకుంటున్నారు. గొప్ప తగువులాటే! మీ సరస్వతి అన్నట్టే ఈ చిక్కు విన్నా తీర్చలేం! పోనీండి మీ అభిప్రాయం ఏమిటి చెప్పండి? ఎవరు నిజంగా మోసపోయినట్టు? పక్షపాతం వద్దు" అన్నది ఆత్రుత ఉట్టిపడుతూను.

అంత్యశ్రీ ధూమవర్తి వెలిగిస్తూ "పక్షం వద్దు పాతం వద్దు, ఇద్దరూ పూర్తిగా మోసపోయారు" అన్నాడు. ★


**36** Persons are awarded prizes in our Competition No. 39. 1st prize 6, 2nd prize 1, 3r dprize 20 and 4th prize 9 persons. Full particulars against 0—4—0 annas stamps

# గెలవండి 25,000 గెలవండి

రిజిష్టర్డు నెం. 628. పోటీ నెం. 41.

సీలువేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ మెసర్సు. ప్రిమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది. వారి అధికారముతో అది ప్రకటించబడును. ప్రథమ బహుమతి ఆల్ కరెక్టు రు. 12,500. రెండవబహుమతి, మొదటి రెండు లైనులు కరెక్టు రు. 6,500 మూడవ బహుమతి, మొదటి ఒక లైన్ కరెక్టు రు. 3,500. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబర్లు కరెక్టు రు. 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యెటైనా వుండవచ్చును.

RAISING COMPETITIONS

KEY S. NO 39 128 to 143=542

| | | | |
|---|---|---|---|
| 132 | 131 | 143 | 136 |
| 137 | 142 | 130 | 133 |
| 138 | 141 | 129 | 134 |
| 135 | 128 | 140 | 139 |

We hereby certify that the above is the solution in original deposited with us by Raising Competitions No. 39 on 18.4.55 in a sealed cover which was opened in our presence to-day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd

[signature]

## ఆఖరు తేది 13-6-55 ఫలితములు 27-6-55

ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/-; 14 ఎంట్రీలకు రు. 10/-.

550

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

సాల్వు చేయవలసిన విధానము :—ఈ చదరములో 130 నుండి 145 వరకు గల అంకెలు నిలువునా అయిమూలలా అడ్డముగా ఎటు కూడినా 550 వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకమారే వాడాలి. సాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తమ పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును. మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పోటీ యెంట్రీల వెంట పంపవలెను. ప్రతి మనియార్డరు ఫారము నకు జతపరుచు కూపనులోసొమ్ము పంపువారు తమపేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను. "వసూలునుబట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." ఈ పోటీలో మేనేజరు తీర్మానము ఆఖరు, చట్టబద్ధమైనది. 0-4-0 స్టాంపులు పంపినచో పోస్టులో ఫలితములిస్తు పంపబడును. మా ప్రత్యేకరూల్సు, షరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.

THE RAISING COMPETITIONS No. 41, 28 (3), Thandavaraya Gramani St., MADRAS-21.